ప్రతి గింజా కొనుగోలు చేస్తాం..

కొనుగోలు కేంద్రంలో తూకాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

చిన్నశంకరంపేట, మే 14 : రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎంపీపీ శాలిపేట కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యా న్ని మధ్య దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ఆమె వెంట మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, కుమ్మరి రమేశ్ రైతులు ఉన్నారు.

బీవీఆర్ఐటీలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

నర్సాపూర్, మే14 : నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో రెండు రోజుల పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణను అందించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబే ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కంప్యూటర్ శిక్షణతో పాటు కృత్రిమ మేధస్సుపై అవగాహన ఉంటుందని వెల్లడించారు. ఈ నెల 17, 18 తేదీల్లో కళాశాలలోని ఐటీ సెమినార్ హాల్ భాస్కర్ బ్లాక్‌లో ఈ శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఇందుకు ఎలాంటి వయోపరిమితి లేదని ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. శిక్షణ తరగతుల నిర్వహణలో భాగంగా ఉచిత భోజనం, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. పూర్తి వివరాలకు 9491614352,9703152000,9948952051 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

పాపన్నపేట, మే 14 : నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. తమకు రావాల్సిన రోజువారి భత్యం రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతిగా ఇవ్వాలని డిమాండ్ చేసినందుకు లాఠీచార్జి చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఘటనను ఖండిస్తూ, కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.

ఘనంగా భగీరథ జయంతి

చిన్నశంకరంపేట : భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సాగర సంఘం నాయకులు

రామాయంపేట, మే 14 : రామాయంపేట పట్టణంలోని రాజర్షి భగీరథ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం రామాయంపేట పట్టణంలోని సగర సంఘం ఆధ్వర్యంలో సగరులు చిత్తారమ్మ దేవాలయంలో పూజలు చేసి భగీరథ ఫ్లెక్సీతో పట్టణంలో ఊరేగించారు. అనంతరం అంబేద్కర్, ఛత్రపతి శివాజీ విగ్రహాల వద్దకు చేరుకొని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భగీరథ సగర సంఘం నాయకులు మర్కు దత్తు, పోచయ్య, మర్కు యాదగిరి, నగేశ్ తదితరులు ఉన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, మే14 : మండల పరిధిలోని అంబాజిపేటలో సాగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. భగీరథ మహర్షి విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రాజుబాబు, బాలకృష్ణ, ప్రభు, యాదగిరి, శ్రీనివాస్, గణేశ్, నాగులు, నవీన్ తదితరులు ఉన్నారు.

తల్లికి సాయంగా కొడుకు..

- అనారోగ్యంతో పెద్ద కొడుకు
- రేకుల ఇంట్లో జీవనం
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న కుటుంబం

గజ్వేల్, మే 14 : చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అంటాం కానీ ఆ కుటుంబంలో మాత్రం అన్ని కష్టాలే కుటుంబ పెద్ద మృతి చెందడంతో అన్నితానై కొడుకులను చూసుకుంటు తాను జీవనం సాగిస్తుంది. ఉందామంటే ఇల్లు లేకపోవడంతో చిన్న పాటి రేకుల షెడ్‌లోనే జీవనం సాగిస్తున్నారు. ఉన్న వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేసుకొని దొరికిన కూలీ పనులు చేసుకుంటూ కొడుకులతో బతుకుంది. వివరాల్లోకెళ్లితే .. గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామానికి చెందిన పైడి శంకరయ్య రెండు నెలల కింద మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకున్నది. శంకరయ్యకు భార్య నాగమణి (కవిత) ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కొడుకు కనకరాజు కుడి కాలు, చెయ్యి సరిగ్గా పనిచేయకపోవడంతో అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. డిగ్రీ వరకు చదువుకున్న కొడుకు అనారోగ్యంతో బాధపడుతుంటే ఆ తల్లి తల్లడిల్లుతుంది. గత రెండేళ్ల కింద పెద్ద కొడుకు కనకరాజు బ్రెయిన్ సమస్యతో దవాఖానలో చికిత్స తీసుకున్నా ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మందులు వాడుతున్నాడు. ఇక చిన్న కొడుకు శ్రీకర్ ఇంటర్ వరకు చదువుకొని తల్లికి సాయంగా గజ్వేల్‌లోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో పనిచేస్తున్నాడు. తండ్రి మరణంతో తల్లికి సాయంగా నిలబడుతున్నాడు. ఎలాం టి ఆధారం లేకపోవడంతో కుటుంబ పరిస్థితిని చూసిన వారంతా అయ్యోపాపం అంటున్నారు. రెండేళ్ల కింద చిన్న రేకుల షెడ్‌ను వేసుకొని అందులోనే తల్లి, కొడుకులు తలదాచుకుంటున్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఒక వైపు గోడ నిర్మాణం పూర్తి చేయకపోవడంతో అడ్డంగా కవర్ కట్టుకొని అందులోనే ఉంటున్నారు. ప్రభుత్వం తమకు అండగా నిలబడి గృహలక్ష్మి పథకంలో ఇల్లు మం జూరు చేయాలని కోరుతున్నారు.

రేకుల ఇంటి ముందు కొడుకులతో తల్లి నాగమణి

పటిష్ట భద్రత మధ్య ఈవీఎంలు

నర్సాపూర్, మే 14 : పటిష్ట భద్రత మధ్య ఈవీఎంలను భద్రపరిచామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలలో ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపర్చుట, సీల్ వేయడంలో భాగంగా సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి సమక్షంలో సంబంధిత నియోజకవర్గాల ఏఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచి సీల్ వేశామని వెల్లడించారు. దీనితో పాటు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్‌రూమ్‌నకు కూడా సీల్ వేశామని, ఎన్నికలకు సంబంధించిన పేపర్ మెటీరియల్‌కు చెందిన స్క్రూటిని రిపోర్ట్‌లు, స్టాట్యూటరీ రిపోర్ట్‌లు ఎన్నికల పరిశీలకుల సమక్షంలో సీల్ వేశామని తెలిపారు. మంగళవారం ఎలక్షన్ పేపర్ స్ట్రాంగ్‌రూమ్‌ను ఓపెన్ చేసి అబ్జర్వర్, అభ్యర్థుల తరుపున వచ్చిన ప్రజాప్రతినిధుల సమక్షంలో స్క్రూటీ చేశామని, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్‌లలో అతి ఎక్కువ, అతితక్కువ పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాలు, ఈవీఎంలు, రీప్లేస్‌మెంట్ జరిగిన బూత్‌లు వంటి వాటిని స్క్రూటి చేసి పరిశీలించామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సాఫీగా జరిగాయని, ఎక్కడ కూడా రీ-పోలింగ్‌కు అవకాశం లేదని తెలిపారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో మొత్తం 75.09 శాతం పోలింగ్ నమోదయ్యిందన్నారు. సీసీటీవీ కెమెరాల మధ్య, కేంద్ర ప్రభుత్వ సాయుధ దళాల పహారాలో ఈవీఎంలను భద్రపరుస్తున్నామని వెల్లడించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా నర్సాపూర్ నియోజకవర్గంలో 84.25 శాతం ఓట్లు నమోదు కాగా, అత్యల్పంగా పటాన్‌చెరువు నియోజకవర్గంలో 63.01 శాతంగా ఓట్లు నమోదయ్యాయని వెల్లడించారు. గత 2019 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల కంటే ఇప్పుడు 2024లో దాదాపు 4 శాతంపైగా ఓటింగ్ పెరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా ఎస్పీ బాలస్వామి, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, నియోజకవర్గాల ఏఆర్వోలు, డీఎస్పీలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్

సిద్దిపేట అర్బన్: భద్రపర్చిన ఈవీఎంల గది వద్ద ఆర్మ్‌డ్ పోలీసుల బందోబస్తు

భద్రపర్చిన ఈవీఎంలు

సిద్దిపేట అర్బన్, మే 14 : పటిష్టమైన బందోబస్తు మధ్య సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, మూడు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం వీవీ ప్యాడ్స్ నర్సాపూర్ బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూమ్‌లో ఎలక్షన్ నోడల్ అధికారులు, పోలీసు నోడల్ అధికారుల సమక్షంలో భద్రపర్చి సీల్ చేసి పటిష్టమైన ఆర్మ్‌డ్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీసు కమిషనర్ డాక్టర్ బి. అనురాధ తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎం వీవీ ప్యాడ్స్‌ను కరీంనగర్ ఎస్ఆర్ ఆర్ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

సమిష్టికృషితో ఎన్నికలు విజయవంతం

- ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులను అభినందించిన కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, (నమస్తే తెలంగాణ) మే 14 : పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంపై కలెక్టర్ రాహుల్ రాజ్ హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుంచి మే 13వ తేదీ వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. మెదక్ జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషమన్నారు. పోలింగ్ సమయం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకే అయినప్పటికీ ఓటర్లు పెద్ద ఎత్తున ఎండలను సైతం లెక్కచేయక ఓటు హక్కు వినియోగించుకోవడంలో చైతన్యం చాటారని, అందువల్ల గత పార్లమెంటు ఎన్నికల కంటే దాదాపు 4 శాతం అధికంగా పోలింగ్ నమోదు అయ్యిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, అనధికారులు, జిల్లా ప్రజలు, పాత్రికేయులను కలెక్టర్ రాహుల్ రాజ్ అభినందించారు.

ఉచిత విద్యుత్‌కు ఆపరేటర్ల నిర్లక్ష్యం

- అందని జీరో బిల్లులు ఆపరేటర్లు చేసిన తప్పిదాలకు అర్హులైన వారికి అందని
- గృహ జ్యోతి పథకం ఎడిట్ ఆప్షన్ లేక ఇబ్బందులు

మెదక్‌రూరల్, మే 14 : గృహజ్యోతి పేరుతో ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్ పథకం అమలు చేస్తుంది. ఇందులో భాగంగా ప్రజాపాలనలో దరఖాస్తులు సమర్పించిన అర్హులైన వారికి జీరో బిల్లులు జారీ చేస్తున్నారు. కొంత మందికి అర్హత ఉన్నా ఈ జీరో బిల్లులు జారీ చేయకపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రజాపాలన రశీదు సంబంధిత పత్రాలతో ఎంపీడీవో, మున్సిపాల్ కార్యాలయాలకు వెళ్తుతున్నారు.

ఆపరేటర్ల తప్పిదం వినియోగదారులకు అందని జీరో బిల్లులు

ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కోసం ఎక్కువగా ప్రైవేట్ కంప్యూటర్ నిర్వాహకులకు ఈ ప్రకియను అప్పగించారు. దరఖాస్తు ఫారంలో అన్నిపథకాలకు ఐచ్ఛికాలు ఇచ్చినా ఆపరేటర్లు చాలా మంది ఆయా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు, ఆపరేటర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో నమోదు ప్రకియ సక్రమంగా జరగలేదు. దీంతో ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలకు దరఖాస్తు చేసినా, కొందరి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో నాట్ ఆప్లై అని చూపిస్తే పథకం వర్తించదు. ఇప్పుడు సంబంధిత పత్రాలతో కార్యాలయలకు వెళితే తాము ఏమి చేయలేమని దరఖాస్తులో చేయనట్లు సూచిస్తోంది. ఎడిట్ ఆప్షన్ వచ్చినప్పుడు నమోదు చేస్తామని పత్రాలు తీసుకొని పంపుతున్నారు. ఆపరేటర్ల నిర్లక్ష్యం వల్ల తమకు గృహజ్యోతి పథకం వర్తించడం లేదని ఆవేదన చెందుతున్నారు. సంబంధిత ఆపరేటర్లపై చర్యలు తీసుకుంటే ఇలాంటి తప్పిదాలు కావని కోరుతున్నారు. ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సవరణ కోసం వచ్చే వారి సమస్యలను గుర్తించి ఆన్‌లైన్ సాంకేతిక సౌకర్యలను కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

మెదక్‌లో ప్రజాపాలన సేవాకేంద్రంలో దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు (ఫైల్)



దరఖాస్తుచేస్తుకున్నా.. అందని గృహజ్యోతి పథకం

ప్రజాపాలనలో దరఖాస్తు ఫారంలో గృహజ్యోతి పథకానికి దరఖాస్తుచేస్తుకున్నా. రశీదు సంబంధిత అధికారి సంతకం చేసి ఇచ్చాడు, కానీ ఆపరేటర్ నిర్లక్ష్యం వల్ల కంప్యూటర్‌లో దరఖాస్తు చేయలేదని చూపిస్తుంది. అందువల్లన జీరో బిల్లు రావడానికీ ప్రస్తుతం అవకాశం లేదని చెబుతున్నారు. కొత్తవారికి అవకాశం వచ్చినప్పుడు దరఖస్తూ చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. ఎడిట్ ఆప్షన్ ఇచ్చి మాకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

-కంతి స్వప్న,అప్పాజిపల్లి

ప్రాణాలకు రక్షణ.. హెల్మెట్

- ట్రాఫిక్ నిబంధనల మార్పుతో పెరిగిన వినియోగం
- తప్పకుండా హెల్మెట్ వాడాలంటున్న పోలీసులు

రాయపోల్‌లో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై రఘుపతి, సిబ్బంది

రాయపోల్, మే 14 : అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. హెల్మెట్ ధరించక పోవడంతో ద్విచక్రవాహనదారులు చాలా మంది సంఘటనలోనే మృత్యువాత పడి వారి కుటుంబాలకు తీరని వేధన మిగిలిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారించడానికి ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేస్తూ, ఉల్లఘించిన వారికి పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. దీంతో ద్విచక్రవాహనదారులు హెల్మెట్ వాడడం పెరిగింది. తమను తాము రక్షించుకోవడానికి హెల్మెట్ తప్పనిసరని ప్రభుత్వాలు చెబుతున్నా వినియోగించే వారు చాలా తక్కవే. అయితే మం డల కేంద్రాలు, గ్రామాల్లో సైతం హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిని పట్టుకొని ట్రాఫిక్ పోలీసులు భారీగా జరిమానాలు విధిస్తుండడంతో వాహనాదారులు తప్పని పరిస్థితుల్లో హెల్మెట్‌లు కొనుగోలు చేస్తున్నారు. పోలీసుశాఖ ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు కుడా హెల్మెట్ ధరించి వాహనాలను నడపడం ద్వారా వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ప్రజలు కుడా హెల్మెట్ ధరిస్తారని పోలీసులు అంటున్నారు.

హెల్మెట్‌తో ఎన్నోరకాల లాభాలు

ప్రాణాలను రక్షించే హెల్మెట్‌ను కొనుగోలు చేస్తున్నా.. వాహనదారులు ముందుగా వాటి నాణ్యత, కంపెనీ చూస్తున్నారు. సాధరణంగా మార్కెట్‌లో ఐఎస్ఐ బ్రాండ్ ప్రతి హెల్మెట్‌పై ఉంటుంది. కానీ నాణ్యత కొన్ని కంపెనీలే ఇస్తున్నాయి. నాణ్యతకు తగినట్లుగా ధర కుడా ఉంటుంది. నాణ్యతను బట్టి రూ. 500 నుంచి, రూ1000, రూ.1500 వరకూ హెల్మెట్‌లు అందుబాటులో ఉన్నాయి. మహిళల కోసం ఆకర్షణీయమైన ప్రత్యేక హెల్మెట్లు అందుబాటులో ఉన్నాయి.

హెల్మెట్ తప్పక ధరించాలి

ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు నిర్లక్ష్యం వహించరాదు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. మ ద్యం సేవించి అతి వేగంగా బైక్ నడిపినా, ట్రిపులు రైడింగ్ వెళ్లినా కఠిన శిక్షలు ఉంటాయి. తమ వాహనాలపై ఏమైనా ఆన్‌లైన్ జరిమానాలు పెండింగ్‌లో ఉన్నయో చెక్ చేసుకోవాలి. వాహదారులు ప్రతి ఒక్కరూ కచ్చితంగా రోడ్డు నిబంధనలు పాటించాలి.

-రఘుపతి ఎస్సై, రాయపోల్ మండలం

యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ

హుస్నాబాద్, మే 14: హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బాకాలనీలో క్రికెట్ క్రీడాకారులకు కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు బోనగిరి రజిత మంగళవారం క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. సరైన సామగ్రి లేక ఇబ్బందులు పడుతూ క్రికెట్ ఆడుతున్న యువకులకు కిట్లు ఇచ్చి ఆడుకున్న రజితకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైతే మరింత క్రీడా సామగ్రిని కొనుగోలుచేసి ఇస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీకి చెందిన క్రీడాకారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేస్తున్న బోనగిరి రజిత

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, మే 14: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (సీబీసీఎస్) (ఏఐసీటీఈ) అన్ని బ్రాంచిల మొదటి, ఏడో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షలతో పాటు బీఏ లాంగ్వేజెస్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాల కోసం ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సభ్యులుగా ఐఐసీటీ సైంటిస్టులు

సిటీబ్యూరో, మే 14 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి చెందిన పలువురు పరిశోధకులు సభ్యులుగా ఎన్నికయ్యారు. చీఫ్ సైంటిస్ట్‌గా వ్యవహరిస్తున్న. డాక్టర్ టీ వెంకటేశ్వర్ రావు, డాక్టర్ సూర్యప్రకాశ్ సింగ్, డాక్టర్ ఎస్ రామ్మోహన్, డాక్టర్ ప్రత్యాయ్ బాసక్, డాక్టర్ నివేదిత సాహూ, డాక్టర్ ఎం మధుమాల, డాక్టర్ జీ జితేందర్ రెడ్డి, డాక్టర్ అందుగులపాటి సాయి ఎఫ్‌టీఏఎస్‌కు సభ్యులుగా వ్యవహరించనున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రామాయంపేట, మే 14 : తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాలని మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అమ్‌తుల్ జమాల్ ఆస్త్రా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామాయంపేట పురపాలికలోని కోమటిపలి వద్ద ఉన్న మాడల్ స్కూల్‌లో ఉన్న ఇంటర్‌మీడియట్ పాఠశాలకు మొదటి సంవత్సరానికి ఈ నెల 10 నుంచి 25వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించబడుతున్నాయని తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణులైన వారు నేరుగా రామాయంపేట నెట్‌సెంటర్లకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

భలేభలే ఎడ్లబండి

వేసవి సెలవులను గ్రామాల్లో చిన్నారులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఓదిక్కు ఎండలు దంచికొడుతున్నాయి. మంగళవారం వర్గల్ మం డలం గౌరారం, పాములపర్తికి వెళ్లే రోడ్డుమార్గంలో ముగ్గురు చిన్నారులు తమ తాతకట్టిన జోడెడ్లబండిపై షికారు చేస్తూ బాయికాడికి బాటపట్టారు. ఇది చూసిన వాహనదారులు వాహ్.. అంటూ పిల్లఎడ్లబండిని అనుసరిస్తూ సెల్ఫీలు దిగారు.

-వర్గల్, మే 14

డీసీఎం,బస్సు ఢీ.. ఒకరికి తీవ్రగాయాలు

చేగుంట, మే 14: డీసీఎం వ్యాన్‌ను ప్రైవేటు బస్సు ఢీకొన్న సంఘటనలో డీసీఎం డ్రైవర్‌కు తీవ్రగాయాలైన సంఘటన చేగుంట మండలం వడియారం బైపాస్‌లోని జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. చేగుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున డీసీఎం వ్యానును ఓ ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. ప్రమాదంలో మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌కు చెందిన డీసీఎం డ్రైవర్ రమేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. చేగుంట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్నీ గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657